దోచుడే తప్పా అభివృద్ధి లేదు

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ డీకే అరుణ

గద్వాలటౌన్, మార్చి 23 : రాష్ట్రంలో దోచుడే తప్పా అభివృద్ధి ఊసే లేదని, రాష్ట్రంలో కాంగ్రెస్‌ను నమ్మే స్థితిలో ప్రజలు లేరని మహ బూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడుగా నూతనంగా ఎన్నికైన రామాంజనేయులు ప్రమాణ స్వీకరణ కార్యక్రమాన్ని ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎస్‌వీ ఈవెంట్ హాల్‌లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆమెతో పాటు ఆథోని ఎమ్మెల్యే పార్థసారథి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పనైపోయిందన్నారు. ప్రజా సమస్యల పట్ల ప్రభుత్వానికి ఏమాత్రం అవగాహన లేదన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. అలాగే ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. కార్యక్రమంలో రామచంద్రా రెడ్డి, భరత్, రవికుమార్, వెంకట్రాములు, శివా రెడ్డి, రాజగోపాల్, జయశ్రీ, కృష్ణవేణి, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే

గద్వాల, మార్చి 23 : గద్వాల నియోజకవర్గంలోని ఆయా గ్రామాల లబ్ధిదారులకు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి 900మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం అందించిన ఈ సహాయాన్ని ఆడబిడ్డల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గద్వాల నియోజకవర్గాన్ని విడతల వారీగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ చైర్మన్లు సుభాన్, వెంకటేశ్, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లు హనుమంతు, శ్రీకాంత్ రెడ్డి, ప్రజాప్రతినిధులు గట్టు తిమ్మప్ప, భాస్కర్, కృష్ణారెడ్డి, విక్రమ సింహా రెడ్డి, రాజారెడ్డి, రామన్‌గౌడ్, విజయ్‌కుమార్, ప్రతాప్‌గౌడ్, రాజశేఖర్, సుదర్శన్‌రెడ్డి, రఘుకుమార్‌శెట్టి, మురళి, తదితరులు పాల్గొన్నారు.

సింగిల్‌విండో చైర్మన్ కుటుంబానికి పరామర్శ

పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీరం

వీపనగండ్ల, మార్చి 23 : తూంకుంట సింగిల్‌విండో చైర్మన్ రామన్‌గౌడ్ సతీమణి సురగౌని రాధమ్మ అంతిమ్మ యాత్రలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆదివారం పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. బీఆర్ఎస్ పార్టీకి నిరంతరం అండగా ఉంటున్న సింగిల్‌విండో చైర్మన్ రామన్ గౌడ్ కుటుంబంలో విచార ఘటన దురదృష్టమన్నారు. భవిష్యత్‌లో కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మనోధైర్యం కల్పించారు. ఆయన వెంట పార్టీ శ్రేణులు, స్థానికులు ఉన్నారు.

కమ్యూనిస్టు పార్టీకి వందేళ్ల చరిత్ర

- సీపీఐ రాష్ట్ర నాయకుడు, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- వైభవంగా సీపీఐ వందేండ్ల వసంతోత్సవం

ర్యాలీ నిర్వహిస్తున్న సాంబశివరావు

వనపర్తి, మార్చి 23 (నమస్తే తెలంగాణ): పేదల కోసం పుట్టిన కమ్యూనిస్టు పార్టీకి మరణం లేదని, మనిషి ఉన్నంత వరకు పార్టీ ఉంటుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. అధికారం కోసం కమ్యూనిస్టు పార్టీ ఏనాడు పాకులాడ బోదని స్పష్టం చేశారు. ఆదివారం వనపర్తిలో సీపీఐ వందేళ్ల వసంతాల ఉత్సావాల సందర్భంగా జిల్లా సీపీఐ కార్యదర్శి విజయరాములు అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. కార్యక్రమానికి కూనంనేని ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. స్వాతంత్ర్య పోరాటం కంటే ముందు నుంచి కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలు చేపట్టిందని, ఎందరో మహానుభావులు పుట్టిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని పేర్కొన్నారు. భగత్‌సింగ్‌లాంటి వీరులు, రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, చాకలి ఐలమ్మలాంటి గొప్పవారు పుట్టిన పార్టీ అన్నారు. పౌరుషాలు, త్యాగాలు, న్యాయ పోరాటాలకు వేదికగా కమ్యూనిస్టు పార్టీ పని చేస్తున్నదన్నారు. పేదల కోసం ఎందరు నాయకులు జైలుకు వెళ్లారని, జైలుకు వెళ్లిన వారిలో కమ్యూనిస్టులే అధికమన్నారు. దున్నేవాడికే భూమి కావాలని, కార్మికుడికి అన్నం పెట్టాలని పోరాటం చేస్తున్న దేవరని కూనంనేని ప్రశ్నించారు. బ్రిటీష్ సామ్రాజ్యాన్ని పారద్రోలడానికి ఉరికంబాలు ఎక్కిన చరిత్ర కమ్యూనిస్టులదన్నారు. పథకాల పేరు చెప్పి ఓట్లు దండుకోవడం తప్పా మరొకటి లేదని పేర్కొన్నారు. చట్టాలు ధనవంతులకు అనుకూలంగా పని చేస్తున్నాయన్నారు.

కాగా, సభకు ముందు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాలనరసింహా, నాయకులు శ్రీరాం, కళావతమ్మ, చంద్రయ్య, మాసన్న, రమేశ్, శ్రీహరి, గీత, కృష్ణవేణి పాల్గొన్నారు.

భగత్‌సింగ్‌ను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

- వనపర్తి, గద్వాల జిల్లాల్లో షాహీద్ భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు వర్ధంతి
- నివాళులర్పించిన పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజాసంఘాల నాయకులు

వనపర్తిటౌన్ : మహనీయుల స్ఫూర్తి వేదిక ఆధ్వర్యంలో..

గద్వాల అర్బన్, మార్చి 23 : యువత భగత్‌సింగ్‌లోని పోరాటతత్వం, అన్నాయాన్ని ఎదిరించే ధీరత్వాన్ని స్ఫూర్తిగా తీసుకొని దోపిడీని అరికట్టాలని పీడీఎస్‌యూ జిల్లా హాలీంపాషా అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రగతి శీల ప్రజా స్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య పోరాట యోధులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖేదేవ్‌ల వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో ఉన్న భగత్‌సింగ్ విగ్రహానికి పలువురు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు ధానయ్య, కోళ్ల అంజి, నవీద్, షఫీ, విజయ్ పాల్గొన్నారు.

వనపర్తిలో..

వనపర్తిటౌన్, మార్చి 23 : వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ప్రజా వాగ్గేయకారుడు రాజరాంప్రకాశ్, మహనీయుల స్ఫూర్తి వేదిక నేతలు గిరిరా జచారి, నాగరాజు, వెంకటేశ్, మల్లికార్జున్, రాంబాబు, మురళి, నర్సింహ, రమేశ్‌చారి, విజయ్‌కుమార్, రంగస్వామి, సతీశ్, రఘునాథ్‌రెడ్డి, భాషానాయక్ నాగరాజు, రవి, మహేశ్, అంజి, గట్టయ్య, గోకరయ్య, మషన్న, ఆంజనేయులు, పెద్ద మన్నెం, వెంకటయ్య, కృష్ణమ్మ, సతీశ్, వెంకటేశ్, ఆదిత్య, యాదయ్య, రఘుపతి రావు, మన్నెంకొండ, రాజు, కృష్ణబాబు, సురేశ్, రవి పాల్గొన్నారు.

ఖిల్లాఘణపురంలో..

ఖిల్లా ఘణపురం, మార్చి 23 : మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సామాజిక కార్యకర్త కమ్మరి గోపి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమర యోధులు భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల వర్ధంతిలను నిర్వహించారు. ముందుగా వారి చిత్రపటాలకు ముఖ్య అతిథులుగా హాజరైన ఏఎస్సై నాగరాజు, హెడ్ కానిస్టేబుల్ శ్రీను, ప్రకాశ్‌తో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నరేందర్, భాస్కర్, విజయ్‌కుమార్, రాములు పాల్గొన్నారు.

పెబ్బేరులో..

పెబ్బేరు, మార్చి 23 : విప్లవ వీరులు భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవుల వర్ధంతిని ఆదివారం మండల కేంద్రంలోని సుభాశ్ చౌరస్తాలో సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాల నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బాలయ్య, నాయకులు రాజు, ఖాజ, భాస్కర్ పాల్గొన్నారు.

మల్దకల్‌లో..

మల్దకల్, మార్చి 23 : మండలంలోని ఎల్కూర్‌లో ఆదివారం భగత్‌సింగ్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకుడు రంగన్న స్వాతంత్ర్య సమరయోధులు రాజుగురు, సుఖిదేవ్, భగత్‌సింగ్ చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు.

గద్వాల అర్బన్ : గద్వాలలో భగత్‌సింగ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

పాన్‌గల్‌లో..

పాన్‌గల్, మార్చి 23 : భగత్‌సింగ్ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని, మతోన్మాదంపై పోరాటాన్ని కొనసాగించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్యానాయక్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంతోపాటు తెల్లరాళ్లపల్లి, తెల్లరాళ్లపల్లి తండాల్లో సీపీఎం యువజన సంఘాల ఆధ్వర్యంలో కామ్రేడ్ భగత్‌సింగ్ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో శేఖర్‌యాదవ్, కురుమయ్య, నాగరాజు, రవికుమార్, చిట్టెమ్మ, అనిత ఉన్నారు.

అయిజలో..

అయిజ, మార్చి 23 : భగత్‌సింగ్ ఆశయాల స్ఫూర్తితో నేటి యువత నడుచుకోవాలని సీఐటీయూ, పీడీఎస్‌యూ నాయకుడు చాంద్‌పాషా పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని బీసీ వసతి గృహంలో భగత్‌సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తిరుమల్, సురేందర్ పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన

వనపర్తి, మార్చి 23 (నమస్తే తెలంగాణ) : భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన నిర్వహించారు. సీపీఎం పట్టణ కార్యదర్శి పరమేశ్వరాచారి అధ్యక్షతన చేపట్టిన కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాగడాల ర్యాలీ అంబేద్కర్ చౌక్, పాత బస్టాండు, ఇందిరాపార్క్, వివేకానంద చౌక్ మీదుగా రాజీవ్ చౌరస్తా వరకు చేరుకున్నది. అనంతరం పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ అందరికీ విద్య, ఉద్యోగం, ఆర్థిక అసమానతలు లేని రాజ్యం కోసం భగత్‌సింగ్ పోరాటం చేశారన్నారు. భగత్‌సింగ్ ఆశయాల సాధనకు ప్రతి జక్కరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు రాజు, లక్ష్మి, కురుమయ్య, రమేశ్, మదన్, మదిలేటీ, బాలస్వామి, భీమయ్య, ఉమా, రేణుక, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

వనపర్తిలో సీపీఎం ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన

శాంతి భద్రతల పరిరక్షణకే కమ్యూనిటీ కాంటాక్ట్

- డీఎస్పీ వెంకటేశ్వరరావు

కాలనీవాసులతో మాట్లాడుతున్న డీఎస్పీ వెంటేశ్వరరావు

వనపర్తి టౌన్, మార్చి 23 : నేరాల నిర్మూలన, శాంతి భద్రతల పరిరక్షణ కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ తనిఖీలు చేపట్టినట్లు డీఎస్పీ వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశాల మేరకు సీఐ కృష్ణ, ఎస్సై హరిప్రసాద్ ఆధ్వర్యంలో సీఐలు ఇద్దరు, 12 మంది ఎస్సైలు, 88 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి పట్టణంలో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలో 300 ఇళ్లను సోదాలు నిర్వహించారు. నెంబర్ ప్లేట్‌లు లేని ఓ కారు, 3 ఆటోలు, 62 ద్విచక్ర వాహనాలు మొత్తం 66 వాహనాలను అదుపులోకి తీసుకొని సీజ్ చేసి టౌన్ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. సంబంధిత వాహనాల యజమానులు తమ వాహనాల పత్రాలను చూపించి వాహనాలను తీసుకెళ్లాలని వాహనాల యజమానులకు సూచించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ నేరాల నిర్మూలన కోసం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిచమన్నారు. ప్రభుత్వ పాలసీకి వ్యతిరేకంగా నిషేధిత గుట్కాల, గుడుంబా తయారీ, గంజాయిని విక్రయించడం, పీడీఎస్ రైస్ అక్రమ రవాణా, కలప అక్రమ రవాణా వంటి చట్టవ్యతిరేక వైఖరి కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వాహనాలు నడిపేటప్పుడు సమయంలో హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. అదేవిధంగా మహిళలు భద్రతే పోలీసుల లక్ష్యమని, మహిళలు, యువతులు, చిన్నపిల్లలతో మర్యాదగా ప్రవర్తించి వారిని గౌరవించాలన్నారు. ప్రజా శాంతికి భంగం కలిగించే విధంగా ఎవ్వరైన ప్రవర్తిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100కు కాల్ చేయాలన్నారు. కార్యక్రమంలో భాగంగానే కమ్యూనిటీ కాంటాక్ట్ పోలీసింగ్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రజలు దీనికి సహకరించాలని కోరారు. కాలనీల్లో సీసీ కెమెరాలను అమర్చుకోవాలని సూచించారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయినట్లయితే వెంటనే 1930 లేదా డయల్ 100కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐలు కృష్ణ, రాంబాబు, ఎస్సైలు హరిప్రసాద్, జలందర్‌రెడ్డి, ఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్, మహిళా కానిస్టేబుల్స్, హోంగార్డ్స్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆశకార్యకర్తల ముందస్తు అరెస్టు

మల్దకల్ పోలీస్ స్టేషన్‌లో ఆశ కార్యకర్తలు

మల్దకల్, మార్చి 23 : ఆశ కార్యకర్తలకు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే జీతాలు పెంచుతానని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత మాటా మార్చారని, దీనికి గానూ ఈనెల 24వ తేదీ చలో హైదరాబాద్ కార్యక్రమానికి ఆశ కార్యకర్తలు పిలుపునిచ్చారు. కాగా రాష్ట్ర ఆశ కార్యకర్తల పిలుపు మేరకు హైదరాబాద్‌కు వెళ్లకుండ ఆశ కార్యకర్తల సంఘం మండల అధ్యక్షురాలు కాంతమ్మను తన సొంత గ్రామం అయిన బిజ్వారంలో ఇంటి వద్ద ఆదివారం పోలీసులు అరెస్టు చేసి మండలంలోని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అలాగే మండల ఆశ కార్యకర్తల కార్యవర్గ సభ్యురాలైన వినోద, తిమ్మలమ్మ, మద్దమ్మలను వారి గ్రామాల్లో పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కాంతమ్మ మాట్లాడుతూ తమకు రూ.18 వేల వేతనం పెంచే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదని హెచ్చరించారు.

రాజోళిలో..

రాజోళి, మార్చి 23 : రాజోళి మండల ఆశ కార్యకర్తలను రాజోళి మండల పోలీసులు ఆదివారం ఉదయం 10గంటలకు వారిని ముందస్తుగా అరెస్టు చేసి రాత్రి 8గంటల వరకు పోలీస్ స్టేషన్‌లోనే ఉంచారు. రాజోళి మండలానికి చెందిన 13మంది ఆశ కార్యకర్తలో ఉద్యోగుల క్రమబద్ధీకరణ, జీతాల పెంచాలని కోరుతూ చలో హైదరాబాద్‌కు తరలి వెళ్లేందుకు వెళ్తున్న ఆశకార్యకర్తలను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేశారు. రాత్రి 8గంటల వరకున్న మహిళలకు కనీస వసతులు లేకుండా పోలీస్ స్టేషన్‌లో ఉంచడం సిగ్గుచేటని వారి భర్తలు పోలీస్ స్టేషన్ ముందు అలజడి చేశారు. అనంతరం స్థానిక నేతలు సంజీవ రెడ్డి, శశి కుమార్, తిరుమలేశ్, ఆంజనేయులు ఆశ కార్యకర్తలకు మద్దతు తెలిపి వారిని వెంటనే రిలీజ్ చేయాలని ఉన్నత అధికారులను డిమాండ్ చేశారు.

తల్లిదండ్రులు

సహకరించాలి

వనపర్తి టౌన్, మార్చి 23 : పదో తరగతి విద్యార్థులు పరీక్షలు రాసే సమయంలో వారి తల్లిదండ్రులు సహకరించాలని హెచ్ఎం గణేశ్‌కుమార్ సూచించారు. మండలంలోని చిట్యాల గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం గణేశ్‌కుమార్, ఇంగ్లిశ్, తెలుగు ఉపాధ్యాయులు రవి, షఫీ పదో తరగతి విద్యార్థులు తెలుగు, ఇంగ్లిష్ పరీక్షలు రాయడంతో ఆదివారం వారి ఇంటికి వెళ్లి పరీక్షలు ఎలా రాశారు అని అడిగి తెలుసుకున్నారు. మిగతా సబ్జెక్టులు కూడా మంచిగా రాసి మంచి ఉత్తీర్ణతను సాధించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలోఉపాధ్యాయులు ఉన్నారు.

క్రీడలతో వ్యక్తులు, ప్రాంతాల మధ్య సఖ్యత

గట్టు, మార్చి 23 : క్రీడలతో వ్యక్తులు, ప్రాంతాల మధ్య సఖ్యత ఏర్పడుతుందని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు బాసు హనుమంతు స్పష్టంచేశారు. మండలంలోని గొర్లఖాన్‌దొడ్డిలో శ్రీతిక్క తాత జాతర సందర్భంగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి టోర్నమెంట్‌ను ప్రారంభించి బ్యాట్ చేతపట్టి ఆటాడి అందరినీ అలరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసికోల్లాసం ఏర్పడు తుందన్నారు. క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో క్రీడలకు మంచి ప్రోత్సాహం లభించిందని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు బాసు హనుమంతు కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు బొజ్జయ్యనాయుడు, వెంకటన్నగౌడ్, నాయకులు బస్వరాజు, రామునాయుడు, తిమ్మప్ప, శ్రీరాములు, తిమ్మప్పగౌడ్, మార్య, వీరేశ్, తిమ్మప్ప గౌడ్‌పాల్గొన్నారు.

అయిజలో..

అయిజ రూరల్, మార్చి 23 : క్రీడలను స్నేహసోదర భావంతో ఆడుకోవాలని ఎస్సై శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని చిన్న తాండ్రపాడు గ్రామంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. ఓటమి గెలుపుకు నాంది అని తెలిపారు. కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై కిరణ్‌కుమార్, నాయకులు మహేశ్, సత్యం పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై హర్షం

హర్షం వ్యక్తం చేస్తున్న కొత్తకోట బీఆర్ఎస్, దళిత సంఘాల నాయకులు

కొత్త కోట, మార్చి 23 : భారత దేశంలో ఉన్న 59 ఎస్సీ ఉప కులాల ఎస్సీ వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాటంలో ఎన్నో ఉద్యమాలు, ఎన్నో పోరాటాలు చేశారని, 2025లో భారత ప్రధాని పార్లమెంటులో కలిసి ఎస్సీ వర్గీకరణ అమల్లోకి తేవడం జరిగిందని బీఆర్ఎస్ ఉమ్మడి పాలమూరు జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్ అన్నారు. కొత్తకోట పట్టణ చౌరస్తాలో ఆదివారం అంబేద్కర్ సంఘం, బేడ బుడగ జంగం సంఘం ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి జిల్లా మాజీ సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి, అయ్యన్న, మాజీ సర్పంచ్ ఆకుల శ్రీనివాసులు, జిల్లా నాయకులు ముడావత్ కిషన్ నాయక్, వనపర్తి మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు జనంపల్లి కిరణ్, ఇజ్రాయిల్, బేడ బుడగ జంగం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు శిరువాటి శ్రీనివాసులు, రాష్ట్ర నాయకులు సిరి గిరి శ్రీనివాసులు, కొత్తకోట మండల అధ్యక్షులు సిరి గిరి ఈశ్వర్, చెలిమిళ్ల ఎల్లప్ప, గణేశ్, శంకర్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

పేకాట స్థావరాలపై దాడులు

- ఆరుగురిపై కేసు నమోదు

అలంపూర్, మార్చి 23 : మండలంలోని జిల్లెలపాడు గ్రామంలోని పేకాట స్థావరంపై పోలీసులు దాడులు నిర్వహించారు. విశ్వనీయ సమాచారం మేరకు ఆదివారం గ్రామంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో ఎస్సై వెంకట స్వామి పోలీసులతో కలిసి దాడులు చేశారు. ఈ దాడుల్లో ఆరు గురిని పట్టుకొని వారి నుంచి రూ.85,320 నగదు, ఐదు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

తిరుమల్‌రెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తాం

అయిజ : తిరుమల్‌రెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రాముడు

అయిజ, మార్చి 23 : నడిగడ్డ జన నేత, బీఆర్ఎస్ సీనియర్ రాష్ట్ర నేత స్వర్గీయ పులకుర్తి తిరుమల్‌రెడ్డి ఆశయాల సాధనే ధ్యేయంగా కృషి చేస్తామని సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు రాముడు, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ నర్సింహులు అన్నారు. స్వర్గీయ పులకుర్తి తిరుమల్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని మండలంలోని ఉత్తనూర్‌లో తిరుమల్‌రెడ్డి విగ్రహానికి, పట్టణం తోపాటు ఊరూరా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అహర్నిషలు అయిజ మండలా భివృద్ధికి ఆయన కృషి చేశాడన్నారు. నడిగడ్డలో జనం గుండెల్లో గుర్తింపు పొంది జననేతగా ఎదిగాడన్నారు. అయిజ మున్సిపాలిటీలో ప్రజలకు తాగునీటి కష్టాలను తీర్చి రైతు బాంధవుడిగా తిరుమల్‌రెడ్డి నిలిచాడన్నారు. కార్యక్రమంలో అలంపూర్ మార్కెట్ మాజీ చైర్‌పర్సన్ సువర్ణమ్మ, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సింగిల్ విండో మాజీ డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలువాలి

అయిజ, మార్చి 23 : యువతి, యువకులు స్వచ్ఛందంగా రక్త దానం చేసి ప్రాణదాతలుగా నిలువాలని ఎస్సై శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని పద్దిపురంలో భగత్‌సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ 18ఏళ్ల నుంచి 60 ఏళ్లలోపు వారు రక్తదానం చేస్తే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రమాదాల బారినపడి క్షతగాత్రులకు రక్తం ఎంతగానో అవసరం పడుతుందన్నారు. అంతకు ముందు భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, రక్తదాన శిబిరంను ప్రారంభించారు. కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా వైస్‌చైర్మన్ తాహేర్, ట్రైనీ ఎస్సై కిరణ్‌కుమార్, భగత్‌సింగ్ యూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు రామకృష్ణ గౌడ్, రాజన్న, చంద్రన్న, శ్రీను, మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

బైక్ అదుపు తప్పి వ్యక్తి మృతి

మదనాపురం, మార్చి 23 : కుక్కను తప్పించబోయి బైక్ అదుపు తప్పి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన శనివారం రాత్రి మండలంలో చోటు చేసుకున్నది. ఎస్సై శేఖర్ రెడ్డి కథనం మేరకు చిన్నచింతకుంట మండలం కురుమూర్తికి చెందిన నంబిరాజు(32) భూత్పూర్ మండలంలోని ముత్తూట్ ఫైనాన్స్‌లో క్యాషియర్‌గా పనిచేస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన శ్రీకాంత్(20) కొత్త కోటలోని ముత్తూట్ ఫైనాన్స్‌లో పనిచేస్తున్నాడు. శనివారం రోజు వారు ఉద్యోగ రిత్యా పని నిమిత్తం ద్విచక్ర వాహనంపై కర్నూల్ నగరానికి వెళ్లి పని ముగించుకొని వారి స్వస్థలానికి బయలుదేరగా సుమారు రాత్రి 11గంటల సమయంలో దుప్పల్లి గ్రామ శివారులో అకస్మాత్తుగా కుక్క అడ్డురాగా దానిని తప్పించబోయి అదుపుతప్పి పక్కనే ఉన్న చెట్టును ఢీ కొట్టినట్లు ఎస్సై తెలిపారు. దీంతో వాహనాన్ని నడుపుతున్న నంబి రాజు తలకు వెనుక భాగాన తీవ్రమైన రక్తగాయమైనదని, వెనక ఉన్న శ్రీకాంత్ కూడా బలంగా గాయాల య్యాయని తెలిపారు. గాయాల పాలైన వారిని చికిత్స నిమిత్తం వనపర్తి జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించగా డాక్టర్ పరీక్షించి రాజు మృతి చెందినట్లు నిర్ధారించారని ఎస్సై అన్నారు. శ్రీకాంత్‌